**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.06.2021.**

# విజయవాడ పోలీస్ శాఖకు స్నాక్ కిట్‌లు అందజేసిన అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు

***పోలీసు సిబ్బందికి స్నాక్ కిట్‌లను పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్ గారు***

ప్రస్తుతం సెకండ్ వేవ్ కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా విజయవాడ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబాలకు కూడా దూరంగా ఉంటూ ఉద్యోగ నిర్వహణలో నిమగ్నమై, ప్రజలు కరోన బారినపడకుండా అవగాహన కల్పిస్తూ, శక్తి వంచన లేకుండా "ఫ్రంట్‌లైన్ వారియర్స్"గా అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమాజంలో పోలీసు వారి పాత్ర మరియు సేవలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు పోలీసు వారి సంక్షేమం దృష్ట్యా ఆరు చిరు ఆహార పదార్థాలతో కూడిన 500 స్నాక్ కిట్‌లను ది19.06.2021వ తేదీన పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలసి అందజేయగా, వాటిని పోలీస్ కమీషనర్ గారు పోలీస్ సిబ్బందికి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ వారి సేవలను గుర్తించి ముందుకు వచ్చి స్నాక్ కిట్‌లను అందించిన అక్షయ పాత్ర ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వంశీధర దాస మరియు విలాస విగ్రహ దాస గారలకు పోలీస్ కమీషనర్ గారు కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీమతి డి.మేరీ ప్రశాంతి గారు, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. లు శ్రీ ఎల్.అంకయ్య, శ్రీ సి.హెచ్.రవికాంత్ గారలు మరియు వెస్ట్ జోన్ ఏ.సి.పి. డా॥ శ్రీ కె.హనుమంతరావు గారు తదితరులు పాల్గొన్నారు.

-- xx --